# ఏప్రిల్ 20 నుండి నిరవధిక సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, అధికారులు అందరూ పాల్గొనండి!

## డిమాండ్స్

1. ఐటిఎస్ అధికారుల విలీనం సమస్య పరిష్కరించాలి.
2. బిఎస్ఎన్ఎల్ డిజిన్వెస్టుమెంటు/ప్రైవేటీకరణ ప్రతిపాదనలు విరమించాలి.
3. విఆర్ఎస్/రిట్రెంచిమెంటు ప్రతిపాదనలు విరమించాలి.
4. బిఎస్ఎన్ఎల్ లోకల్ కాపర్ కేబుల్‌ను వినియోగించుకుని తమ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ సేవలందించేందుకు వీలుగా అద్దెకిచ్చే 'అన్‌బండ్లింగ్' ప్రతిపాదన విరమించాలి.
5. ఔట్ సోర్సింగ్ ప్రతిపాదనలు విరమించాలి.
6. బిఎస్ఎన్ఎల్ మొబైల్ సర్వీసెస్ విస్తరణకు అవసరమైన జిఎస్ఎమ్ ఎక్విప్‌మెంట్‌ను వెంటనే సమకూర్చాలి.
7. 1.1.2007కి ముందు రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ఐడిఏ పెన్షన్‌ను రివైజ్ చేయాలి.

సోదరీ సోదరులారా!

బిఎస్ఎన్ఎల్‌లో 30% వాటాలు అమ్మాలని, లక్షమంది ఉద్యోగులను విఆర్ఎస్/ట్రాన్స్‌ఫర్ల పేరుతో తొలగించాలని, లోకల్ కాపర్ కేబుల్ అన్‌బండ్లింగ్ చేయాలని, నెట్‌వర్క్ స్థాపన మరియు నిర్వహణను ఔట్ సోర్సింగ్‌కు ఇవ్వాలని శ్యాం పిట్రోడా కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయవద్దని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఐటిఎస్ అధికారుల విలీనం సమస్యను వెంటనే పరిష్కరించాలని, బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి అవసరమయిన జిఎస్ఎమ్ ఎక్విప్‌మెంట్‌ను వెంటనే సమకూర్చాలని, 1.1.2007కు ముందు రిటైరయిన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ఐడిఏ పెన్షన్ రివైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నది.

ఈ డిమాండ్స్ సాధించేందుకు ఏప్రిల్ 20, 2010 నుండి దేశవ్యాపితంగా నిరవధిక సమ్మె చేయాలని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల సంఘాల జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. 2010 ఏప్రిల్ 20 ఉదయం 6 గంటల నుండి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, అధికారులు అందరూ డ్యూటీలకు హాజరు కాకుండా నిరవధిక సమ్మెలో పాల్గొనాలని, ప్రభుత్వం దిగివచ్చి డిమాండ్స్ పరిష్కరించేలా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

*అభినందనలతో*

**బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల**
**సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ**
**......................................జిల్లా శాఖ**

(జిల్లాలో ఐక్య కార్యాచరణ కమిటీలో ఉన్న యూనియన్ల పేర్లను ఇక్కడ రాయాలి)

# జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ బిఎస్ఎన్ఎల్ యూనియన్స్ మరియు అసోసియేషన్స్

## ఆంధ్రప్రదేశ్ సర్కిల్

**సర్క్యులర్ తేది 3-4-2010**

## ఏప్రిల్ 20 నుండి నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి!

ప్రియమైన కామ్రేడ్స్,

బిఎస్ఎన్ఎల్ డిజిన్వెస్ట్‌మెంట్, విఆర్ఎస్ పేరుతో ఉద్యోగుల తొలగింపు, ఔట్ సోర్సింగ్, అన్‌బండ్లింగ్ తదితర కార్మిక వ్యతిరేక ప్రతిపాదనలను త్రిప్పికొట్టాలని బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల సంఘాల జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్ చేసింది. ఐటిఎస్ అధికారుల విలీనం సమస్య పరిష్కరించాలని, బిఎస్ఎన్ఎల్ అభివృద్ధికి అవసరమైన జిఎస్ఎం మొబైల్ లైన్స్ ఎక్విప్‌మెంట్ సమకూర్చాలని, 1.1.2007కి ముందు రిటైరైన బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ఐడిఏ పెన్షన్ రివైజ్ చేయాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్స్ కోసం జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపు ననుసరించి 26.3.2010న దేశవ్యాపితంగా అన్ని రాష్ట్ర/జిల్లా కేంద్రాలలో జరిగిన ధర్నాలలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, అధికారులు భారీ స్థాయిలో పాల్గొని జయప్రదం చేసారు.

ఈ డిమాండ్స్ పై 26.3.2010న కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి శ్రీ గురుదాస్ కామత్ మరియు 1.4.2010న డిఓటి సెక్రటరీ శ్రీ పి.జె. థామస్ ఐక్య కార్యాచరణ కమిటీతో చర్చలు జరిపారు. కానీ నిర్దిష్టమయిన హామీలను ఇవ్వలేదు. కాబట్టి సమ్మె నోటీసులో ప్రకటించిన విధంగా ఏప్రిల్ 20 నుండి నిరవధిక సమ్మె చేయాలని జాతీయ ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు నిచ్చింది. ఈ నిరవధిక సమ్మె జయప్రదమయ్యేందుకు జిల్లాస్థాయిలో ఉద్యోగుల, అధికారుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీని ఏర్పాటుచేసి విస్తృతంగా ప్రచారం చేయాలి. సమ్మె పోస్టర్లును సర్కిల్ ఐక్య కార్యాచరణ కమిటీ ముద్రించి అన్ని జిల్లాల ఐక్య కార్యాచరణ కమిటీలకు పంపిస్తుంది. సమ్మెకి సంబంధించిన కరపత్రం నమూనాను వెబ్‌సైట్స్‌లో పెడుతుంది. ఈ కరపత్రాన్ని జిల్లా ఐక్య కార్యాచరణ కమిటీల తరఫున ముద్రించి ఉద్యోగులు, అధికారులు అందరికీ ఇవ్వాలి. సమ్మె ప్రచారం ఉధృతంగా జరపాలి. ఇందుకోసం అన్ని ఆఫీసులు/స్టేషన్లలో సమావేశాలు జరపాలి.

సమ్మె డిమాండ్స్ పై వివరణను ఈ సర్క్యులర్‌తో పాటు పంపిస్తున్నాము.

నిరవధిక సమ్మె జయప్రదం చేసేందుకు ఉద్యోగుల, అధికారుల సంఘాలన్నీ సమైక్యంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

***బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల ఐక్యత వర్థిల్లాలి!***

అభినందనలతో

**జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ బిఎస్ఎన్ఎల్ యూనియన్స్ & అసోసియేషన్స్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్**

J. Sampath Rao

**జె. సంపత్‌రావు**
కన్వీనర్, జెఎసి &
సర్కిల్ సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్ఇయు

**ఎ. రాజమౌళి**
ఛైర్మన్, జెఎసి &
సర్కిల్ సెక్రటరీ, ఎన్ఎఫ్‌టిఇ

**కె. జయప్రకాష్**
సర్కిల్ సెక్రటరీ, ఎన్‌యుబిఎస్ఎన్ఎల్ (డబ్ల్యు)
(ఎఫ్ఎన్‌టిఒ)

**పి. పద్మనాభరావు**
సర్కిల్ సెక్రటరీ, ఎస్ఎన్ఇఏ (ఐ)

**జె. సాయిబాబా**
సర్కిల్ సెక్రటరీ, ఎఐబిఎస్ఎన్ఎల్ఇఏ

**ఎస్. రాంబాబు**
సర్కిల్ సెక్రటరీ, బిఎస్ఎన్ఎల్‌డబ్ల్యుఆర్‌యు